ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సోమవారం 24 ఆగస్టు 2026 పేజీలు 10

## తస్మాత్ జాగ్రత్త...
# అప్రమత్తతోనే ఆరోగ్యం




## వర్షాకాలం వ్యాధులతో భయం
## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో నివారణ

**మెట్ పల్లి డివిజన్, ఆగస్టు 23 (విజన్ఆంధ్ర)**

ప్రస్తుత వర్షకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండటంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటువ్యాధులు వేగంగా విస్తరించే అవకాశం ఉంది. కలుషిత నీటివల్ల డయేరియా, అతిసారం వంటి వ్యాధులు విస్తృతంగా వస్తాయి. దీనికి తోడు దోమకాటు కారణంగా మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులు వచ్చే అవకాశం లేకపోలేదు. వైద్య, ఆరోగ్యశాఖ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక రచించినప్పటికీ వ్యక్తిగతంగా ఎవరికి వారు కొన్ని నియమాలు తప్పక పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజ ఆరోగ్యం కోసం సమష్టిగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కోసం ప్రతి

మిగతా 2 లో..

# మృత్యువులను వీడని బంధం
# భార్య మృతిని తట్టుకోలేక భర్త మరణం..

*- వివాహ బంధం అంటే ఏడు అడుగుల జన్మల బంధం అంటారు కష్టసుఖాల్లో కలకాలం తోడుగా కలిసి ఉంటామని పెళ్లినాడు ప్రమాణాలు చేసుకున్నారు ఒకరి కోసం ఒకరిగా బతకారు అన్యోన్య దంపత్యానికి ప్రేమకు సాక్షులుగా నిలిచిన ఈ దంపతులు మృత్యువులను తమ బంధాన్ని వీడలేదు శనివారం తన భార్య మరణం తట్టుకోలేక భర్త కూడా ప్రాణాలు విడిచాడు..*

## అంతిమయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**రుద్రంగి ,ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర):**

మండల కేంద్రానికి చెందిన సాధుల్లా, ఆసీనా వీరిద్దరూ తన కుటుంబ సభ్యులతో కలిసి రుద్రంగి నుండి చందుర్తి వెళుతుండగా శనివారం కారు ప్రమాదానికి గురైంది. హసీనా అక్కడికక్కడే ప్రాణాలు వదలగా సాదుల్ల పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ కి తరలించారు. తన భార్య మరణం వార్తను తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన సాదుల్లా ఆదివారం ఉదయం మరణించాడు. ఒకరోజు వ్యవధిలోనే భార్యాభర్తలిద్దరూ మృతి చెందడం ఇద్దరినీ ఒకేసారి అంతక్రియలు నిర్వహించడం చూసిన ప్రతి ఒక్కరికి కంఠతడి పెట్టింది. ఏడడుగుల బంధం ఏడు జన్మల బంధం అనేందుకు నిదర్శనంగా భార్యాభర్తల మరణం మండల కేంద్రంలో


మిగతా 2 లో..

# మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులు ప్రారంభం

**వేములవాడ,ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర):**

**రాజకీయాలకు అతీతంగా కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**గదుల నిర్మాణానికి సహకరించిన దాతలు, కుల పెద్దలకు అభినందనలు**



2 లో..

# పేదింటి గృహప్రవేశానికి ‘వెలిచాల’ కానుక

- ఇందిరమ్మ ఇల్లు పూర్తయితే ఆడబిడ్డ ఇంటికి కొత్త వెలుగు
గృహప్రవేశం చేసుకునే కుటుంబాలకు ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ అందజేత
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రకటన



**కరీంనగర్, ఆగస్టు 23 విజన్ ఆంధ్ర**

ఇందిరమ్మ ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు, పేద కుటుంబానికి అది భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుకు భరోసా. అలాంటి సొంతింటి కల నెరవేరిన వేళ ఆ కుటుంబంతో సంతోషాన్ని పంచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేసుకునే ప్రతి కుటుంబానికి తన వంతుగా ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ కానుకగా అందజేస్తానని ప్రకటించారు.

ఈ కార్యక్రమాన్ని చామనపల్లి గ్రామం నుంచి

మిగతా 2 లో..

# ప్రయివేట్ పాఠశాలలో మరో ఘోరం...!

- ఆర్యభట్ట పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ఎలుకల మందు తాగి ఆత్మహత్య యత్నం..!!
- ప్రైవేట్ పాఠశాలల తీరు పై చేతులెత్తేసిన విద్యాశాఖ అధికారులు..!!
- అన్ని శాఖల అధికారులను చురుగ్గా మేనేజ్ చేస్తున్న పాఠశాల మేనేజ్ మెంట్..!



6 లో..

# తస్మాత్ జాగ్రత్త... అప్రమత్తతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేయాలి.

**వైరల్ ఫీవర్ (విష జ్వరం) :**

వాతావరణంలో మార్పులు, కొన్నిరకాల వైరస్ల కారణంగా వైరల్ ఫీవర్ సోకుతుంది. ఇంట్లో ఒకరికి వస్తే మిగతా వారికి కూడా ఈ ఫీవర్ బారిన పడే అవకాశం ఉంది. ఈ జ్వరంలో రోగికి 103 నుంచి 107 ఫారిన్ హీట్ వరకు జ్వరం ఉంటుంది. గొంతు నొప్పి, జలుబు, ఆకలి మందగించడం, తలనొప్పి, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**మలేరియా :**

వర్షాకాలంలో దోమకాటుతో వచ్చే వ్యాధుల్లో మలేరియా ప్రధానమైంది. దోమ కుట్టిన 10 నుంచి 14 రోజులలోపు అది లక్షణాలు బయట పడతాయి. రోజు విడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒంటి నొప్పులు, చలి ఎక్కువగా ఉంటుంది. చెమటలు పట్టడం, కొన్ని సార్లు వాంతులు కూడా వచ్చే అవకాశం ఉంది. జ్వరం వచ్చిన తొలి రోజునే మలేరియాను నిర్ధారించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధికి సకాలంలో చికిత్స పొందకపోతే కాలేయం. కిడ్నీ, గుండె, రక్తనాళాలపై ప్రభావం చూపి రోగి కోమాలోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది.

**డెంగీ :**

దోమ కుట్టిన వారం తర్వాత ఆకస్మికంగా తీవ్ర మైన జ్వరం వస్తుంది. కళ్లు కదిలించలేని పరిస్థితి ఎదురవుతుంది. ఎముకలు, కండరాల్లో భరించలేని నొప్పి వస్తుంది. కొందరి శరీరంపై పొక్కులు, దద్దుళ్లు వంటివి వస్తాయి. వాంతులు, వికారం, రక్తంతో కూడిన మలవిసర్జన కనిపిస్తాయి. ఈ వ్యాధికారక వైరస్ రక్తంలో ఉత్పత్తి అవుతున్న ప్లేట్లెట్స్ను తినేస్తుంది. ఫలితంగా రక్తంలో ప్లేట్ లెట్ సంఖ్య గణనీయంగా తగ్గి అంతర్గత రక్తస్రావం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. నీటిపై ఉండే దోమద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. అందుకే నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి ఒకవేళ నీటి నిలువ ఉంచవలసి వస్తే వాటిపై కచ్చితంగా మూతలు ఏర్పాటు చేయాలి. నిర్లక్ష్యం చేయకూడదు.

**చికున్ గున్యా :**

డెంగీ కారక దోమకాటుతోనే చికున్గున్యా వ్యాధి సోకుతుంది. గున్యా వైరస్ బారిన పడిన వారిని కుట్టిన దోమ మరొకరికి కుట్టడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ రకమైన జ్వరం వచ్చిన వారికి ఒంటి నొప్పులు, తీవ్రమైన కీళ్ల నొప్పులు ఉండి కాళ్లు చేతుల్లో వాపులు కనిపిస్తాయి. మూడు నుంచి ఆరు నెలలపాటు ఈ నొప్పులు తగ్గవని వైద్యులు చెబుతున్నారు.

**డయేరియా :**

కలుషిత నీరు, ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డయేరియా సోకుతుంది. వ్యాధిసోకిన వారికి నీళ్ల విరోచనాలు అవుతాయి. రోజుకు నాలుగు నుంచి ఐదుసార్లు విరోచనాలు అయితే డయేరియాగా గుర్తించాలి. అయితే రోగికి రోజులో పది నుంచి 20 సార్లు నీళ్ల విరోచనాలు అవుతాయి. వాంతులు కూడా ఎక్కువగా ఉంటాయి. కలుషితం వల్ల ఈ వ్యాధి సంభవిస్తుంది. కాబట్టి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరూ ఆనారోగ్యాని కి గురయ్యే అవకాశం ఉంటుంది.

**జాగ్రత్తలు :**

డయేరియా సోకిన రోగికి కాసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగించాలి. కొబ్బరినీళ్లు, మజ్జిగ, కొన్ని రకాల శీతల పానీయాలు ఇవ్వాలి. లీటర్ నీటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు కలిపి మూడు నుంచి నాలుగు గంటలకు ఒకసారి తాగించాలని వైద్యుల సలహా, ఈ సీజన్లో సాధ్యమైనంత వరకు బయట ఆహారం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. శుభ్రమైన మంచినీటిని మాత్రమే తాగాలి. బయట పదార్థాలకు దూరంగా ఉండాలి. ఇంట్లో ఆహారం తినే ముందు కాళు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి. ఇంట్లో దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి ఆవరణలో పాత టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బోండాలలో వర్షం నీరు నిలవడంతో దోమలు పెరుగుతాయి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని దోమలు వ్యాప్తి చెందకుండా నివారించగలిగితే వ్యాధులు సోకే అవకాశం కూడా ఉండదు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**ముందస్తు చర్యలు శూన్యం :**

వాతావరణంలో మార్పులు వచ్చి వర్షాలు కుదరడంతో వేడిమి తగి వాతావరణం చల్లబడిపోయింది. కురుస్తున్న వర్షాలతో రోగాల బారిన పడే అవకాశం ఉంది. ముందస్తుగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అధికారులు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత వంటి వాటిపై అవగాహన సదస్సులు నిర్వహించటం లేదు. దోమలు వృద్ధి చెందకుండా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. వ్యాధులు ప్రబలి విష జ్వరాల బారిన పడకముందే అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, దోమలు నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు.కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో పల్లె జగదీష్-శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరైన వెలిచాల రాజేందర్ రావు నూతన గృహంలోకి అడుగుపెడుతున్న దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మొట్టమొదటిసారిగా ఈ దంపతులకు ఇండక్షన్ స్టవ్ తో పాటు బోళ్ల సెట్ ను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, మొదటి విడతలో నాలుగు లక్షల ఇళ్లు మంజూరు చేయగా ఇప్పటికే పెద్ద సంఖ్యలో నిర్మాణాలు పూర్తవుతున్నాయని, రెండో విడతలో మరో రెండు లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పేదల సొంతింటి కలను నిజం చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళు మంజూరయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రేకుల షెడ్లు వేసుకుని లేదా గోడల వరకు నిర్మాణం పూర్తి చేసుకుని ఇబ్బందులు పడుతున్న అర్హులైన కుటుంబాలకు కూడా పథకం కింద రూ.2 లక్షల వరకు ప్రభుత్వ సహాయం అందించే అవకాశం ఉందని, ఇలాంటి వారు తమ గ్రామ సర్పంచ్ ను సంప్రదించాలని సూచించారు.అనంతరం చామనపల్లిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించగా సంఘ భవన నిర్మాణానికి తన వంతు సహాయం అందించడంతో పాటు ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని గౌడ కులస్తుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఇరుకుల్ల గ్రామంలో విజయలక్ష్మి-రామ్ రెడ్డి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి నెలలోపు పనులు పూర్తయ్యేలా చూస్తానని, బిల్లులు ఎప్పటికప్పుడు అందేలా అధికారులతో సమన్వయం చేస్తానని తెలిపారు. అనంతరం కురుమ సంఘం సభ్యులతో కలిసి బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, జగ్గాని కనకయ్య, నాయకులు మూల కృష్ణారెడ్డి, అనంతుల రమేష్, పోరండ్ల రమేష్, ఉప సర్పంచ్ గాలిపల్లి రవి, కస్తూరి అశోక్ రెడ్డి, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దూడం మల్లేశం, దాసరి ఆంజనేయులు, భూర్ల లక్ష్మీరాజం, దికొండ శంకరయ్య, గాజంగి రమేష్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సత్రంలో అదనపు గదులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదనపు గదుల నిర్మాణానికి దాతలు, కుల పెద్దలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. మున్నూరు కాపు కుల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సత్రంలో అదనపు గదుల నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షించారు.

# మృత్యువులను వీడని బంధం భార్య మృతిని తట్టుకోలేక భర్త మరణం..

(మొదటి పేజీ తరువాయి..)



సంభవించింది. గంటల వ్యవధిలోనే ఇద్దరు మృత్యువాత పడడం గ్రామస్తులనే కాక చుట్టూ పక్కనున్న గ్రామస్తులు సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా విషయం తెలుసుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి భౌతికకాయానికి నివాళులర్పించి వారి అంతిమ యాత్ర పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒకే కుటుంబంలో తక్కువ వ్యవధిలోనే ఇద్దరు మృతి చెందడంతో రుద్రంగి మండల కేంద్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి దంపతులకు గ్రామస్తులు తీవ్ర విచారణ వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నారు.

# భక్తుల సౌకర్యమే లక్ష్యం.. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు










# ప్రభుత్వ ఉత్తర్వు 97 రద్దు చేయాల్సిందే..

## లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం తప్పదు - మాజీ మంత్రి గంగుల కమలాకర్ హెచ్చరిక




**కరీంనగర్, ఆగస్టు 23 విజన్ ఆంధ్ర**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నమూనా గురుకుల మహిళా సాంకేతిక కళాశాలలో ఆదివారం ఉద్రిక్త వాతావరణం నెలకొనగా ప్రభుత్వం తీసుకొచ్చిన 97వ ఉత్తర్వుతో తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ చదువులు దూరమవుతాయని, ముఖ్యంగా మూడో సంవత్సరం చదువుతున్న తమకు ప్రవేశ పరీక్ష రాసే అవకాశం కోల్పోతామని, పరీక్షలు ఎలా ఉంటాయో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని విద్యార్థినులు కన్నీటి పర్యంతమై తమ గోడును వెళ్లబోసుకోగా ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ వెంటనే కళాశాలకు చేరుకుని విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి బాధలను ఓపికగా విని మీ భవిష్యత్తు కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని భరోసా ఇచ్చి అనంతరం మాట్లాడుతూ తాను స్వయంగా ఇంజనీరింగ్ చదువుకున్న వ్యక్తిగా చెబుతున్నానని, సాంకేతిక విద్య పూర్తి చేసి రెండో సంవత్సరం ఇంజనీరింగ్ లో చేరిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తారని, అలాంటి గొప్ప విధానాన్ని పక్కనపెట్టి కొత్త నమూనా పేరుతో సాంకేతిక విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసి పేద విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతోందని, ఈ విద్యను నిర్వీర్యం చేయడం ద్వారా ఆ కళాశాలలకు చెందిన కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఈ ఉత్తర్వును తెచ్చారని, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఇదే విధంగా నైపుణ్య విశ్వవిద్యాలయంలో కలపాలని చూస్తే విద్యార్థుల వ్యతిరేకతతో అక్కడి ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి 97వ ఉత్తర్వును బేషరతుగా రద్దు చేసి పాత సాంకేతిక విద్యా విధానాన్ని కొనసాగించాలని, లేదంటే విద్యార్థుల పక్షాన నిలిచి శాసనసభ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, పేద విద్యార్థుల నోటికాడి ముద్దను లాక్కునే ఈ దుర్మార్గపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తీవ్ర స్థాయిలో హెచ్చరించగా ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, శాతవాహన విశ్వవిద్యాలయ విద్యార్థి విభాగం బాధ్యుడు చుక్క శ్రీనివాస్, నాయకులు గంగాధర చందు, మొగిలోజు వెంకట్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొని 97వ ఉత్తర్వు రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# ఎల్లారెడ్డిపేట మండల బంజారా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర):**

ఎల్లారెడ్డిపేట మండల బంజారా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భూక్యా దేవీలాల్ నాయక్, ఉపాధ్యక్షుడిగా అజ్మీర దేవేందర్, ప్రధాన కార్యదర్శులుగా భూక్యా కాలు నాయక్, అజ్మీర రమేష్ ఎంపికయ్యారు.గౌరవ అధ్యక్షుడిగా మాలోతు రాజు నాయక్, సంయుక్త కార్యదర్శులుగా భూక్యా గణేష్, ఎన్. కైలాస్, కోశాధికారిగా మాలోతు పుణ్య నాయక్ ఎన్నికయ్యారు.ముఖ్య సలహాదారులుగా కొజ్మీర రాజు నాయక్, అజ్మీర తిరుపతి నాయక్, మాలోతు సూర్య నాయక్లను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా ధరావత్ కళ్యాణ్, భూక్యా సీతయ్య నాయక్, ధరావత్ తిరుపతి, అజ్మీర బాలునాయక్, భూక్యా సంతోష్, అజ్మీర రాజులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బంజారా సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సంఘ ఐక్యత కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

# ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలకు కళాకారులందరూ తరలిరావాలి

**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర)**

తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ కన్వెన్షన్ అగ్రహారంలో ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, జానపద కళాకారుల సంఘం నాయకులు పాల్గొననున్నారు. జానపద కళలు, కళాకారుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జానపద కళాకారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కళాకారుల ఐక్యతను చాటుతూ ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారికి వెండి కానుకలు సమర్పించిన దాతలు

**ముస్తాబాద్, ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర)**



పోతుగల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి, శివకేశవ ఆలయంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో రూ.5 లక్షల విలువైన వెండి కానుకలను సమర్పించారు. బాలయ్యగారి తన్నీరు భారతీయ రాజేశ్వరరావు, ఆయన కుమారుడు ప్రసాద్ రావు, సరిత దంపతులు స్వామివారి సేవలో భాగస్వాములై సుమారు రెండు కిలోల బరువున్న వెండి తీర్థ పాత్రలు, మంగళహారతి వెండి సెట్ను ఆలయ అర్చకులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ దాతలను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.భక్తిశ్రద్ధలతో స్వామివారికి కానుకలు సమర్పించిన దాతల కుటుంబంపై శ్రీ సీతారామచంద్ర స్వామివారి, ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.దాతల కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సకల ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వేరోస్ జ్ఞాన సమ్మేళనం ను విజయవంతం చేయండి: కొంకటి శేఖర్.

**బోయినిపల్లి ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర):**

బోయినపల్లి మండలశీలో ఈరోజు చలో గంగాధర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఆగస్టు 30వ తేదీన గంగధార మండల కేంద్రాశీలో జరగబోయే స్వేరో జ్ఞాన సమ్మేళనం పోస్టర్ ని కొంకటి శేఖర్ మరియు రామశీచ లక్ష్మీరాజాం, స్వేరో నాయకులు కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ..యువత తమ భవిష్యత్తును తమ చేతుల్లోనే ఉందని,కేవలం చదువుకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, సంపూర్ణ ఐక్యతతో ముందుకు సాగాలని సమాజాన్ని సరైన మార్గంలో నడిపించడంలో, యువత పాత్ర అత్యంత కీలకమని అతను అభిప్రాయపడ్డారు.దేశంలో లేదా సమాజంలో మార్పు రావాలంటే ప్రధానంగా అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం అనే మూడు రంగాలు బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ మూడింటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, చైతన్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ నెల 30న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల కేంద్రంలో ఈ మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జ్ఞాన సమ్మేళన సభలో స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అతను వెల్లడించారు.ఈ బహిరంగ సభకు విద్యార్థులు,యువజన సంఘాలు, శ్రేయోభిలాసులు,ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయలని పిలుపునిచ్చారు. సీనియర్ స్వేరో నాయకులు రామశీచ లక్ష్మీరాజం, స్వేరో దేశాయిపల్లి సర్పంచి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, స్వేరో నాయాకులు బొడ్డు తిరుపతి, కన్నం అనిల్, అక్కనపల్లి శేఖర్ ,కన్నం సాగర్ ,అక్కనపల్లి పరశురామ్ ,కొంకటి దిలీప్ ,బత్తిని హరీష్ గౌడ్ ,కొంకటి ప్రవీణ్ స్వేరో ,బత్తిని అనిల్ గౌడ్ ,మాడిశెట్టి గంగారాం ,మల్లారపు చందు ,కుర్మా శ్రీనివాస్ ,కన్నం సంజీవ్ ,అర్జున్ ,పెగ్గిర్ల శేఖర్ స్వేరో ,పెగ్గర్ల తిరుపతి స్వేరో ,రాజశేఖర్ రెడ్డి ,బాబు స్వేరో ,రంజిత్ స్వేరో ,ప్రవీణ్ ,అంజి రెడ్డి , పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# హమాలి కార్మికుల ధర్నాను విజయవంతం చేద్దాం: గురిజాల శ్రీధర్.

### రేపటి హమాలి కార్మికుల ధర్నాను విజయవంతం చేద్దాం.

### రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు పిలుపు.

**బోయినిపల్లి ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర):**


బోయిని పల్లి మండలం, నీలోజుపల్లి గ్రామంలో ఈరోజు సమావేశం సందర్భంలో భాగంగా గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ.. రేపు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన హమాలి కార్మికుల ధర్నాన లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు యూనియన్ హమాలి కార్మిక సోదరులందరికీ పిలుపునివ్వడం జరుగుతుంది.కార్మికులు, సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, ఆవుల మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో అరుదైన హైడాటిడ్ సిస్ట్

# శస్త్రచికిత్స విజయవంతం.

## ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్ మహిపాల్ ఆధ్వర్యంలో విజయవంతమైన ఆపరేషన్



**జమ్మికుంట, ఆగస్టు 23 ( విజన్ ఆంధ్ర)**

జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలో అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో జనరల్ సర్జన్ డాక్టర్ మహిపాల్ విజయవంతంగా నిర్వహించారు. సిరిసేడు గ్రామానికి చెందిన 70 ఏళ్ల రైతు 16 సంవత్సరాల క్రితం హనుమకొండలోని ప్రముఖ ఆసుపత్రిలో కాలేయంలోని హైడాటిడ్ సిస్ట్‌ల తొలగింపునకు లాప్రోస్కోపి శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే ప్రస్తుతం ఆయనకు కాలేయంతో పాటు పొత్తికడుపులోని పెరిటోనియం ప్రాంతానికి కూడా హైడాటిడ్ వ్యాధి విస్తరించింది. ఆపరేషన్ చేయడానికి దాదాపు 8 ఆసుపత్రులు నిరాకరించడంతో, రోగి కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రులను సంప్రదించిన అనంతరం చివరకు జమ్మికుం టలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆశ్రయించారు. రోగిని పరీక్షించిన డాక్టర్ మహిపాల్, కాలేయంలో సుమారు 12 హైడాటిడ్ పరాన్నజీవి తిత్తులు ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ ద్వారా శస్త్రచికిత్స చేయాలని రోగి బంధువులకు వివరించారు. శస్త్రచికిత్స సమయంలో కాలేయం మరియు పొత్తికడుపు ప్రాంతంలో ఉన్న హైడాటిడ్ తిత్తులను, వాటి గోడలను జాగ్రత్తగా తొలగించారు. తిత్తుల్లోని పరాన్నజీవులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేకమైన స్కోలిసైడల్ ఏజెంట్ ఉపయోగించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో డాక్టర్ మహిపాల్ తన అనుభవాన్ని ఉపయోగించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. అరుదైన మరియు సాధారణంగా అధిక వ్యయంతో కూడుకున్న ఈ శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించడంపై రోగి కుటుంబ సభ్యులు డాక్టర్ మహిపాల్ మరియు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్లిష్టమైన మరియు అరుదైన శస్త్రచికిత్సలను అనుభవజ్ఞులైన వైద్యుల ఆధ్వర్యంలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

# భక్తుల సౌకర్యమే లక్ష్యం.. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

## భీమేశ్వర స్వామి ఆలయంలో ఈవో రమాదేవి ప్రత్యేక పర్యవేక్షణ

## బద్ది పోచమ్మ ఆలయంలో క్యూలైన్‌కు శాశ్వత షెడ్డు ఏర్పాటు



**వేములవాడ రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర బ్యూరో):**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయాల్లో భక్తుల సౌకర్యానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆదివారం సెలవు దినం కావడంతో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి పర్యవేక్షించారు. భీమేశ్వర ఆలయంలో ఈవో ప్రత్యేక పర్యవేక్షణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను ఈవో పరిశీలించారు. ఆలయంలో నిరంతరం పారిశుభ్రత పాటించాలని, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. భక్తుల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు అడగడం, తీసుకోవడం చేయరాదని స్పష్టం చేశారు. ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డులకు కూడా ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు మొబైల్ ఫోన్లతో ఫొటోలు, వీడియోలు తీయకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎగ్జిట్ మార్గం ద్వారా ఎవరినీ ఆలయంలోకి అనుమతించరాదని సూచించారు. భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేయడం లేదా వారికి ఇబ్బందులు కలిగించడం వంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈవో రమాదేవి క్యూ లైన్లలోని భక్తులను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లడ్డూ ప్రసాదం విక్రయ కౌంటర్‌ను పరిశీలించి సేవల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు.

**బద్ది పోచమ్మ ఆలయంలో శాశ్వత షెడ్డు**

శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ మార్గంలో సీసీ రోడ్డుపై శాశ్వత షెడ్డు ఏర్పాటు చేశారు. ఈవో ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణలో డీఈఓ నవీన్, ఈఈ రాజేష్ ఆధ్వర్యంలో పనులను మూడు రోజుల్లో పూర్తి చేశారు.

ఎండ, వర్షం నుంచి భక్తులకు రక్షణ కల్పించడంతో పాటు మహిళా భక్తులు, ఇతర భక్తులు సౌకర్యవంతంగా క్యూలో నిలబడి దర్శనం చేసుకునేలా ఈ షెడ్డు ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి పనులు శంకుస్థాపన కై మండలంలో పర్యటన.



**కమాన్‌పూర్, ఆగస్టు 23: (విజన్ ఆంధ్ర )**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం కమాన్‌పూర్ మండలంలో సోమవారం పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు మండల కేంద్రంలో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం ఆదివరాహ స్వామి దేవాలయానికి రూ.95 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తారు. కమాన్‌పూర్ గ్రామంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈజీఎస్ లో నిర్మించిన రోడ్డు పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే గుండారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామం నుండి మంగపేట కు వెళ్లే దారిలో రూ.3.05 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఆదివరాహ స్వామి జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొంటారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రాథమిక పాఠశాల అటెండర్ మృతి

**మూడు తరాలకు అటెండర్ గా సేవలందించిన అలువాల హనుమయ్య.**

**హనుమయ్య మృతి చెందడం చాలా బాధాకరం,**

**సుంకె రవిశంకర్ మాజీ ఎమ్మెల్యే.**



**బోయినిపల్లి ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర):**

బోయినిపల్లి మండలం, అనంతపల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు, అలువాల రాజయ్య గారి తండ్రి హనుమయ్య ఈరోజు అనారోగ్యంతో మృతి చెందగా, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నివాళులర్పించారు. అనంతపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా ఎన్నో సంవత్సరాలు సేవలందించి, ఉపాధ్యాయులకు సహకరిస్తూ విద్యార్థుల పట్ల ఎంతో ఆప్యాయతతో, తన బాధ్యతలను నిర్వర్తించిన శ్రీ అలువాల హన్మయ్య గారి మరణం ఎంతో బాధాకరమని, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. పాఠశాల పట్ల అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు, మంచితనం మరియు ఆప్యాయతను, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున ఘన నివాళులు అర్పిస్తు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. ఆయన వెంట మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్, బిఆర్ఎస్ నాయకులు మల్లారపు చందు, కమలాకర్, జలెందర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య

**గంభీరావుపేట ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర)**

గంభీరావుపేట మండలం ముస్తాఫానగర్ గ్రామానికి చెందిన చిలుక లింగం (50)అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు మృతునికి ఇద్దరు పిల్లలు కూతురు, కుమారుడు కాగా కూతురు వివా హానికి అప్పలతో పాటు కుమరుడు సైతం పని లేక తిరగడంతో, చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై ఆదివారం సాయంత్ర గ్రామ శివారులోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మ చేసుకున్నట్లుగా తెలిపారు. మృతుని భార్య దేవవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు ధర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు.

# టీటీడీ ధర్మశాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలి

**వేములవాడ ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర)**

వేములవాడ రాజన్న క్షేత్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మశాల, కల్యాణ మండపం పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయించాలని జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు తెలంగాణ టీటీడీ ఆలయ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్, తెలంగాణ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి నేమూరి శంకర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. దాదాపు 60 ఏళ్ల క్రితం ఎకరన్నర విస్తీర్ణంలో నిర్మించిన ఈ ధర్మశాల ప్రస్తుతం నిర్వహణ లేక శిథిలావస్థకు చేరిందని తెలిపారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో కొండగట్టు ఆలయానికి రూ.35 కోట్ల టీటీడీ నిధులు మంజూరైన విషయాన్ని గుర్తుచేస్తూ, అదే తరహాలో వేములవాడ ధర్మశాల ఆధునికీకరణకు కూడా నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై టీటీడీ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని శంకర్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ బండారి కృష్ణప్రియ రాజకుమార్, నాయకులు పెంటల మహేష్, నేరెళ్ల నరేష్‌గౌడ్, కొలగాని చందు, ఎడ్ల నీరజ్, మహమ్మద్ చాంద్, మేడిశెట్టి రోహిత్, గాజుల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కమాన్‌పూర్‌లో ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

## నేటి నుంచి 26 వరకు వేడుకలు.. హాజరుకానున్న మంత్రి శ్రీధర్‌బాబు



**కమాన్‌పూర్, ఆగస్టు 23(విజన్ ఆంధ్ర )**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం నుంచి ఈ నెల 26వ తేదీ బుధవారం వరకు జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కొసన కాంతారెడ్డి తెలిపారు.జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయానికి వెళ్లే రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హవనం, కళ్యాణ మహోత్సవం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, 7 గంటలకు అంకురార్పణ, రక్షాబంధనం, మృత్యం గ్రహణం కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ నెల 24న ఉదయం నిత్యాభిషేకం, గోపూజ, ఆదివరాహ హవనం, సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, నిత్య పూర్ణాహుతి నిర్వహించనున్నారు. 25న నిత్యాభిషేకం, గోపూజతో పాటు ఉదయం 10 గంటలకు శ్రీ ఆదివరాహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం పూర్ణాహుతి, సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు .26న జయంతి ప్రధాన వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు 108 కలశాలతో అష్టోత్తర శతఘటాభిషేక మహోత్సవం, 11.30 గంటలకు సత్యపూర్ణాహుతి, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ఆదివరాహ స్వామివారికి భక్తులు సమర్పించిన రజత కవచధారణ, అనంతరం మహాప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

**మూడు రోజుల పాటు అన్నదానం**

జయంతి ఉత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కమాన్‌పూర్ మండలానికి చెందిన, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో స్థిరపడిన వ్యాపారవేత్తలు మాదాసు సుజాత--రవీందర్ అన్నదానానికి దాతలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

**హాజరుకానున్న మంత్రి శ్రీధర్‌బాబు**

శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు ఇతర మంత్రులు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరుకానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

# సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్లక్ష్యం?

### ఫిర్యాదుదారులకు న్యాయం..? నిందితులకు వెసులుబాటు..?

### భూ పంచాయతీలు..బెదిరింపులు..కేసులు..ఎస్ఐ గీత తీరుపై జిల్లాలో తీవ్ర చర్చ



**సారంగాపూర్ ఆగస్టు23(విజన్ ఆంధ్ర )**

సారంగాపూర్ మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై గీత వ్యవహారశైలిపై రోజురోజుకూ ఆరోపణలు పెరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి, వివాదాల పరిష్కారం పేరుతో పదేపదే పంచాయతీలు నిర్వహించే వేదికగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులపై సకాలంలో స్పందించకపోవడం, ముందస్తు ఫిర్యాదులను పట్టించుకోకపోవడం, దాడుల అనంతరం బాధితులపైనే కేసులు పెట్టారనే ఆరోపణలు ఎస్ఐ గీత పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

***ఒకే సమస్య.. నెలల తరబడి పంచాయతీలేనా?***

ఒక సమస్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన చోట, పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో పంచాయతీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా భూ వివాదాలు, వ్యక్తిగత గొడవలు పోలీస్ స్టేషన్ పరిధిలోనే నెలల తరబడి కొనసాగుతున్నా తుది పరిష్కారం ఎందుకు చూపడం లేదని పోలీస్ స్టేషన్ చట్టాన్ని అమలు చేసే కేంద్రమా? లేక పంచాయతీలకు అడ్డానా ? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

నాడు కార్యదర్శి.. మొన్న సర్పంచ్.. తర్వాత..?

గతంలో పంచాయతీ కార్యదర్శిని బెదిరించిన వ్యక్తిపై చర్యల విషయంలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. అదే వ్యక్తి మరోసారి సర్పంచ్‌ను బెదిరించే పరిస్థితి ఏర్పడినా ముందస్తు ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బెదిరింపులపై ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ పోలీసులు స్పందించకపోవడంతోనే పరిస్థితి చేయిదాటిందా? అన్న ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

***ముందస్తు ఫిర్యాదు ఉన్నా.. దాడి ఎలా జరిగింది?***

సర్పంచ్‌పై దాడి జరిగే అవకాశం ఉందని ముందస్తుగా ఫిర్యాదు చేసినప్పటికీ తగిన రక్షణ చర్యలు తీసుకోలేదని బాధిత వర్గం ఆరోపిస్తోంది. చివరకు దాడి జరిగిన అనంతరం పోలీసుల నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు బాధితుడిపైనే కేసు నమోదు చేశారనే ఆరోపణలు మరింత కలకలం రేపుతున్నాయి. ముందస్తు ఫిర్యాదు ఉన్నప్పుడు రక్షణ ఎందుకు కల్పించలేదు? **దాడి జరిగిన తర్వాత బాధితుడిపైనే కేసు ఎందుకు..? అనే ఈ రెండు ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాలి.**

**వారం రోజులు గడిచినా అరెస్టు లేదా?**

దాడి ఘటనలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాల్సి ఉండగా వారం రోజులు గడిచినా చర్యలు కనిపించడం లేవు. నిందితుడు బహిరంగంగా తిరుగుతున్నాడనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పోలీసుల స్పందన ఎందుకు ఆలస్యం అవుతోందన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

**పొక్సో కేసులోనూ నిర్లక్ష్యం.?**

పొక్సో కేసులో స్టేషన్ స్థాయిలో బెయిల్ ఇచ్చిన వ్యవహారంపై కూడా బాధిత వర్గాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం రిమాండ్‌కు పంపినట్లు ఆరోపణలున్నాయి. ఒకే కేసులో మొదట ఒక విధంగా, తరువాత ఉన్నతాధికారుల జోక్యంతో మరో విధంగా చర్యలు ఎందుకు జరిగాయి.? అనే అంశంపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

మహిళా ఎస్ఐ ఉన్నా.. మహిళలకు న్యాయం.?

మహిళల ఫిర్యాదుల విషయంలో కూడా పోలీసుల స్పందనపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. మహిళా ఎస్ఐ బాధ్యతల్లో ఉన్నప్పటికీ బాధిత మహిళలు న్యాయం కోసం ఉన్నతాధికారుల గడప తొక్కాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోందని ప్రశ్నిస్తున్నారు.

కేసుల తీరుపై అనుమానాలు.. విచారణ అవసరం

ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదు చేయడం, సెక్షన్ల ఎంపిక, తరువాత కేసుల తీరులో మార్పులు చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేసుల విషయంలో పారదర్శకత పాటిస్తున్నారా? అధికారిక రికార్డులు, ఫిర్యాదులు, కేసు డైరీలను ఉన్నతాధికారులు పరిశీలిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయా..?. అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

***ఎస్ఐపై శాఖాపరమైన విచారణకు డిమాండ్***

సారంగాపూర్ ఎస్ఐ గీత వ్యవహారశైలిపై వస్తున్న వరుస ఆరోపణలను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తేలికగా తీసుకోకుండా స్వతంత్ర శాఖాపరమైన విచారణ చేపట్టాలని బాధితులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్ఐను విధుల నుంచి తప్పించి, అవసరమైతే సస్పెన్షన్‌కు సిఫారసు చేయాలని వారు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల గడప తొక్కితేనే న్యాయమా.?

సారంగాపూర్ మండల ప్రజలు ప్రతి సమస్యకు జిల్లా స్థాయి అధికారులను ఆశ్రయించాల్సి వస్తే స్థానిక పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుందని బాధితులు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ స్టేషన్ అంటే భయపడే ప్రదేశం కాదు.. బాధితుడికి భరోసా ఇచ్చే ప్రదేశం.

చట్టం ముందు అందరూ సమానమే.. అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా, సామాన్యులైనా. అందు వల్ల సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌పై వస్తున్న ఆరోపణలన్నింటినీ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి, తప్పు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు, అవసరమైతే సస్పెన్షన్ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరుగుతోందా..? లేక న్యాయం కోసం జిల్లా అధికారుల గడప తొక్కాల్సిందేనా?" అనే చర్చ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

# ఈనెల 25నవిద్యార్థులకు క్రీడా పోటీలు.

**కమాన్ పూర్ ఆగస్టు 23.(విజన్ ఆంధ్ర )**

ఈనెల 25 వ తేదీన కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) మండల స్థాయి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ తెలియజేశారు. అండర్. 14 ఛ 17 సంవత్సరాల బాయ్స్ ఛ గర్ల్స్ కమాన్ పూర్ మండలంలోని ప్రభుత్వ ఆమోదిత , ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు 2026-27 ఎస్ జి ఎఫ్ ఐ ఫారం పై ప్రధానోపాధ్యాయుల సంతకం తప్పనిసరిగా తీసుకొని హాజరు కావాలన్నారు .,వివరాలకు ం9177025439 76,ం918919942159 సంప్రదించాలని కోరారు.



# పులిపాక బానేష్ కు పురస్కారం అందజేత.

**కమాన్ పూర్ ఆగస్టు 23. (విజన్ ఆంధ్ర )**

కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన పులిపాక కృషి కళా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మెమొంటోను అందజేశారు. ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురస్కరించుకొని కృషి కల్చరల్ అకాడమీ వారు జానపద కళోత్సవాలను ఘనంగా నిర్వహించారు పోల్ ఇండియా పథకాల విజేత నటులు కాసిపాక రాజమౌళి జ్యోతి ప్రజ్వలన చేశారు .అనంతరం పులిపాక బానేష్ కు మేమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, అట్ల జగ్గయ్య ,జనగామ శ్రీనివాస్ ,పండుగ రాజేశ్వరరావు, సిరిపురం శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, పాల నరేష్ ,వేముల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారహ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి.

**కమాన్ పూర్ ఆగస్టు 23. (విజన్ ఆంధ్ర )**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి జయంతి ఉత్సవాలు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కొసన కాంతారెడ్డి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డును పూర్తిగా మరమ్మతులు చేయించడం జరిగిందని పేర్కొన్నారు.ఆదివారం నుండి 26వ తేదీ బుధవారం వరకు జయంతి ఉత్సవాలు కొనసాగలు ఉన్నాయి. అన్నదాన దాతలు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రంగారెడ్డి జిల్లాలో స్థిరపడ్డ వ్యాపారవేత్తమాదాసు సుజాత రవీందర్ లు భక్తులకు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఆదివారం సా॥ 6-30 ని॥లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం సా॥ 7-00 గం॥లకు అంకురార్పణ, రక్షాబంధనం, మృత్యంగ్రహణం

24వ తేదీ సోమవారంఉ॥ 8-30 ని॥ల నుండి నిత్యాభిషేకం, గోపూజ.ఉ॥ 10-00 గం॥ల నుండి ఆదివరాహ హవనము సా॥ 6:30 ని॥లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, నిత్యపూర్ణాహుతి25వ తేదీ మంగళవారం ఉ॥ 8-30 ని॥లకు నుండి నిత్యాభిషేకం, గోపూజ ఉ॥ 10-00 గం॥లకు శ్రీ ఆదివరాహ స్వామి వారి కళ్యాణ మహోత్సవము మ॥ 12:30 ని॥లకు నుండి నిత్యాపూర్ణాహుతి సా॥ 6:30 ని॥లకు శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం, నిత్యపూర్ణాహుతి ఉ 5:00 గం।లకు సుప్రభాతం, నిత్యతిరువారాధన సేవాకాలం,26వ తేదీ బుధవారం ఉ 9:00 గం॥లకు జయంతి సందర్భంగా అష్టోత్తర శతఘటాభిషేక మహోత్సవము 108 కలశములతో అభిషేకం ఉ 11:30 ని॥లకు సత్యపూర్ణాహుతి మా. 12:00 గ॥లకు అదివరాహ స్వామి వారికి భక్తులదే సమర్పించబడిన రజత కవచధారణ, మహాప్రసాద వితరణ శ్రీ ఆదివరాహస్వామి సన్నిధిలో తేది: 24, 25,23 రోజులలో జరుగు జయంతి ఉత్సవాల సందర్భంగా విచ్చేసిన భక్తులకు మూడు రోజుల అన్నదాన కార్యక్రమం జరుపబడును అని తెలిపారు. జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మరియు ఇతర మంత్రులు జిల్లా అధికారులు అలాగే మండల అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.

# ఆది వరహా స్వామివారిని దర్శనం చేసుకున్న బి జె పి రాష్ట్ర నాయకుడు



**కమాన్ పూర్ ఆగస్టు 23.(విజన్ ఆంధ్ర )**

శ్రీ ఆది వరహాస్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ ఆదివరాహ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకం చేశారు. ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యల సతీష్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నాయకులు జంగిపల్లి అజయ్, బర్ల సది, పెద్దపల్లి శ్యామ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ పాఠశాల లో మరో ఘోరం.

**తొర్రూర్, ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర) :**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్యభట్ట స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చార్ల స్వాతి రావిల పుత్రుడు హిమాన్స్ శనివారం రాత్రి హాస్టల్ రూమ్ లో ఎలకల మందు సేవించి విషమ పరిస్థితిలో వున్న ఉదంతం అందరిని విస్మయానికి గురి చేస్తోంది. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వారు రాత్రికి రాత్రి వరంగల్ హాస్పిటల్కు చికిత్స నిమిత్తం ఆ బాబు ను పంపించినారు. ఈ విషయాన్ని ఆ విద్యార్థి తల్లి తండ్రులకు తెలుపగా.. శార్ల స్వాతి రవి లకు ఫోన్ చేసి తెలుపగా వారు హుటాహుటిన బొంబాయి నుండి వరంగల్ కు రావటం జరిగింది.. హిమాన్స్ పరిస్థితి కొంచెం క్రిటికల్ గానే ఉందని కోలుకునే అవకాశాలు ఉన్నాయనీ తెలుస్తోంది. తమ బాబు ఆత్మహత్యా యత్నానికి ప్రిన్సిపల్ వేధింపులే కారణమని హిమాన్స్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంతటి వ్యవహారాన్ని ఆర్యభట్ట స్కూల్ యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా దాచిపెట్టడం వెనక ఎంతటి కుట్ర ఉందో ప్రజలు అర్థం చేసుకొని హిమాన్స్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు తొర్రూర్ ప్రైవేట్ పాఠశాలల్లో ఏ విషయాలు జరుగుతున్నాయో విద్యాశాఖ అధికారులు ఎంఈ ఓ, డిఈఓ, ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్యభట్ట స్కూల్లో ఇప్పటికి ఎన్నో సంఘటనలు జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. లక్షలు ఖర్చుపెట్టి చదివిస్తున్న పిల్లల బాగోగులను చూసుకోలేని యాజమాన్యము పై అధికారులు ఏలాంటి చర్యలు తీసుకుంటారో అని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు వేచి చూస్తున్నారు.




# బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు బిగ్ షాక్..



**జమ్మికుంట, ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర)**

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.అనంతరం వారు మాట్లాడుతూ ఒకవైపు సంక్షేమ పథకాలు, మరొకవైపు అభివృద్ధి రెండు సమపాళ్ళలో ప్రభుత్వం అందిస్తుందని, నియోజవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు ఇంచార్జి గా ప్రణవ్ బలంగా తీసుకువెళ్తున్నారని వారి ఆధ్వర్యంలో పని చేయడానికి ముందుకు వచ్చామని తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు చేరవేస్తామని, మరిన్ని నిధులు తీసుకొచ్చి హుజురాబాద్ అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, డివైసి సెక్రటరీ భాస్కర్,వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్ ఆగస్టు 23 విజన్ ఆంధ్ర**






క్యాన్సర్ బారినపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు తొలిదశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. అయితే ఆసుపత్రులకు వస్తున్న కేసుల్లో ఎక్కువ శాతం మూడో, నాలుగో దశకు చేరుకున్నవేనని, తొలిదశలో గుర్తించిన కేసులు చాలా తక్కువగా ఉంటున్నాయని చెప్పారు. క్యాన్సర్‌పై సరైన అవగాహన లేకపోవడం, వ్యాధి లక్షణాలను ప్రారంభంలోనే గుర్తించకపోవడం, వైద్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలు క్యాన్సర్ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సతో వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని తెలిపారు.

క్యాన్సర్ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు. ఇకపై మానకొండూర్ నియోజకవర్గంలోని క్యాన్సర్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తనవంతు బాధ్యత తీసుకుంటానని, ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.

### క్యాన్సర్ పేషెంట్లకు అందుబాటులో వైద్యం

అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా మానకొండూరులో వైద్య శిబిరం నిర్వహించామని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ అన్ని మండలాల్లో నిర్వహిస్తూ ప్రజలకు వైద్య అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ కవ్వంపల్లి అనురాధ తెలిపారు.

అంకిత్ వైద్య శిబిరానికి వెల్లువెత్తిన ఆదరణ

మానకొండూర్ మండల కేంద్రంలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మూడు రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎం.ఎన్.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ హైదరాబాద్ ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రం వారు క్యాన్సర్ క్లీనింగ్ టెస్టులు నిర్వహించగా, రేకుర్తి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు.


శిబిరంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి , గంగుల రాంరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, నరేష్, రేవెల్లి రాజలింగం, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల సత్యనారాయణ, రామడుగు హరీష్ , గొల్లెన కనుకవ్వ, ఎడ్ల శ్రీధర్, గొల్లెన కొమురయ్య, కలవేని శ్రీనివాస్, ఎన్ బాపురావు, తమ్మిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్లు మాత్రం లక్షల్లో...!!

# గ్రామాల్లో తగ్గని గుడిసెలు...!

## - వైఏసీ ఆర్టీఐ దరఖాస్తుకు సమాచారం




**ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలనే ఆలోచనతో ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి ప్రభుత్వాల వరకు పేద ప్రజలకోసం ఇళ్లు ఇస్తూనే ఉన్నాయి. అందుకు కోట్లాది రూపాయల నిధులు ప్రతి ప్రభుత్వం విడుదల చేస్తోంది.. ఇన్ని ఇళ్లు ఇస్తున్న కాని ఇంకా తెలంగాణలో ఇళ్లు లేని పేదలు ఉన్నట్టుగానే తెలుస్తోంది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరిట మళ్లీ పేదలకు ఇళ్లు నిర్మిస్తోంది..**






**హైదరాబాద్, ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర ) :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2026 జూన్ వరకు రాష్ట్రంలో ఎంతమందికి ప్రభుత్వం నుంచి ఇళ్లు మంజూరయ్యాయనే విషయాన్ని తెలుసుకునేందుకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సమాచార హక్కు చట్టం ద్వారా తెలంగాణ హౌజింగ్ కార్పోరేషన్ ప్రశ్నించింది.వారి ఇచ్చిన సమాచారాన్ని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2026 జూన్ వరకు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వాలు చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు.. 292938 అందులో పేదలకు పంచిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు = 152090ఇంకా నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు = 68078 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2026 జూన్ వరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్దిదారులు నిర్మించుకున్న ఇళ్లు = 1,68,704 ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్దిదారులే ఇండ్లు సొంతంగా నిర్మించుకుంటారు. ఇప్పటివరకు లబ్దిదారులు నిర్మించుకున్న ఇళ్లు = 1,68,704 ఇందిరమ్మ ఇళ్లు ఇంకా నిర్మాణంలో ఉన్న ఇళ్లు = 1,04,004

గుడిసెలు ఎందుకు ఉంటున్నాయి.. –

– రాజేంద్ర పల్నాటి, వైఏసీ పౌండర్

ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు ఏ ప్రభుత్వం మారినా పేదలకు మొదట ఇచ్చే హామీ అందరికి ఉండేందుకు పక్కా గృహాలు ఇస్తామని చెపుతుంటారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి పాలన నుంచి ఇప్పటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు ప్రతి ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇస్తూనే ఉంది. కాని ఇంకా మన తెలంగాణలో ఇళ్లు లేని పేదలు ఉన్నారు, గుడిసెలో బతికే వారు ఉన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక కూడా నాలుగు లక్షలకు పైగా ఇళు నిర్మించారని, నిర్మిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులో తెలిసిపోతుంది. కాని ఎవరికి ఇళ్లు ఇస్తున్నారో మాత్రం తెలియడం లేదు. అసలైన పేదలను పక్కకు పెట్టి తీసుకున్న వాళ్లే తీసుకుంటున్నారో లేదా ఇల్లు నిర్మించకుండానే బిల్లులు కాజేస్తున్నారో దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పటికైనా గుడిసె లేని తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించాలి.

